جمعية خدمة المحتوى
الإسلامي باللغات

అల్ ఇస్లాం
ప్రకృతి సహజమైన, హేతుబద్ధమైన మరియు కుశలమైన ధర్మము

తెలుగు | تلغو | الإِسْلَامُ دِينُ الفِطْرَةِ وَالعَقْلِ وَالسَّعَادَةِ

ఇస్లామీయ విషయావళిని భాషలవారీగా అందించేందుకు
సేవ చేసే సంఘం యొక్క శాస్త్రీయ కమిటీ

ح جمعية خدمة المحتوى الإسلامي باللغات ، ١٤٤٧هـ

جمعية خدمة المحتوى الإسلامي باللغات
الإسلام دين الفطرة والعقل والسعادة - تلغو. / جمعية خدمة المحتوى الإسلامي باللغات - ط١. .- الرياض ، ١٤٤٧هـ
١٦ ص ؛ ..سم

رقم الإيداع: ١٤٤٧/١٨٠٧٨
ردمك: ٩٧٨-٦٠٣-٥١٧-٣٠١-٨

Partners in Implementation

Content Association

Rowad Translation

Byenah

IslamHouse

This publication may be printed and disseminated by any means provided that the source is mentioned and no change is made to the text.

Tel : +966 50 244 7000
info@islamiccontent.org
Riyadh 13245-2836
www.islamiccontent.org

الإِسْلَامُ

دِينُ الفِطْرَةِ وَالعَقْلِ وَالسَّعَادَةِ

అల్ ఇస్లాం
ప్రకృతి సహజమైన, హేతుబద్ధమైన
మరియు కుశలమైన ధర్మము

اللَّجْنَةُ العِلْمِيَّةُ

بِجَمْعِيَّةِ خِدْمَةِ المُحْتَوَى الإِسْلَامِيِّ بِاللُّغَاتِ

ఇస్లామీయ విషయావళిని భాషలవారీగా

అందించేందుకు సేవ చేసే సంఘం యొక్క శాస్త్రీయ కమిటీ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

అల్ ఇస్లాం

ప్రకృతి సహజమైన, హేతుబద్ధమైన మరియు కుశలమైన ధర్మం

అనంతకరుణాప్రదాత అపారకృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

మీరెప్పుడైనా ఆలోచించారా?

భూమ్యాకాశాలను మరియు వాటిలోని గొప్ప సృష్టిరాశులను సృష్టించినది ఎవరు?

వాటిని నియంత్రించే ఇంతటి ఖచ్చితమైన మరియు అత్యంత సంక్లిష్టమైన వ్యవస్థను రూపొందించింది ఎవరు?

కాలం ప్రారంభమైనప్పటి నుండి ఉనికిలో ఉన్న పరిపూర్ణ నియమాల ద్వారా ఈ అనంత విశ్వం ఏ విధంగా నిర్మించబడింది మరియు ఎలా నిర్వహించబడుతోంది?

ఈ విశ్వం తనను తానే సృష్టించుకుందా? లేదా ఇది శూన్యం నుండి ఉద్భవించిందా? లేదా ఇది యాదృచ్ఛికంగా ఏర్పడిందా?

నిన్ను ఎవరు సృష్టించారు?

ఈ ఖచ్చితమైన వ్యవస్థను నీ శరీరంలో మరియు జీవరాశుల శరీరాలలో అమర్చింది ఎవరు?

ఎవరైనా ఏదైనా ఒక గృహం ఎవ్వరూ నిర్మించకుండానే తయారైందని చెప్పినా లేదా ఈ గృహం శూన్యం నుండి తనకు తానే ప్రత్యక్షమైందని చెప్పినా ఎవ్వరూ నమ్మరు. మరి అలాంటప్పుడు కొంతమంది ఈ విశాల విశ్వం సృష్టికర్త లేకుండానే తనకు తానే ఏర్పడింది అంటే ఎలా నమ్ముతారు?

ఏ బుద్ధిమంతుడైనా ఈ విశ్వం యొక్క నిర్దిష్టమైన క్రమపద్ధతి యాదృచ్ఛికంగా ఏర్పడింది అంటే ఎలా అంగీకరిస్తాడు? ఖచ్చితంగా, ఈ విశ్వాన్ని మరియు దానిలోని సమస్తాన్ని సృష్టించి దానిని పోషిస్తున్న మరియు పాలిస్తున్న ఒక మహోన్నతుడైన సృష్టికర్త ఉన్నాడు; ఆయనే పరమ పవిత్రుడు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్.

మహోన్నతుడై అల్లాహ్ మన వద్దకు ప్రవక్తలను పంపాడు. వారిపై దైవగ్రంథాలను అవతరింపజేశాడు. అందులో చిట్టచివరి గ్రంథం దివ్యఖుర్ఆన్. దీనిని అల్లాహ్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింప జేశాడు, ఆయన అల్లాహ్ యొక్క అంతిమ ప్రవక్త. అల్లాహ్ తన గ్రంథాల ద్వారా మరియు ప్రవక్తల ద్వారా: ఆయనను, ఆయన గుణగణాలను, మనపై ఆయనకు ఉన్న హక్కును, ఆయనపై మన హక్కును తెలియపరిచాడు.

మరియు సమస్త సృష్టిని సృష్టించిన ప్రభువు ఆయనేనని మరియు ఆయన సజీవుడు, మరణం లేనివాడు అని మనకు మార్గనిర్దేశం చేశాడు. మరియు సృష్టి అంతా ఆయన ఆధీనంలో ఆయన ఆధిపత్యం క్రింద, ఆయన నియంత్రణలో ఉంది.

మరియు ఆయన గుణాలలో ఒకటి జ్ఞానము. ఆయన జ్ఞానంతో ప్రతి వస్తువును పరివేష్టించి ఉన్నాడని మనకు తెలియజేయబడింది. మరియు ఆయన సమస్తమూ వినేవాడు అన్నీ చూసేవాడు భూమ్యాకాశాలలో ఆయన నుంచి ఏ విషయం దాగి ఉండదు.

మరియు ప్రభువు సజీవుడు, ఆధారభూతుడు, ఆయన నుండే ప్రతి జీవి జీవనాన్ని పొందుతుంది. మరియు ఆయన ఆధారభూతుడు, సృష్టి యొక్క జీవనం ఆయన పైనే ఆధారపడి ఉంది. ఆయన ఇలా ఆదేశించాడు:

﴿اللَّهُ لَا إِلَهَ إِلَّا هُوَ الْحَيُّ الْقَيُّومُ لَا تَأْخُذُهُ سِنَةٌ وَلَا نَوْمٌ لَهُ مَا فِي السَّمَوَاتِ وَمَا فِي الأَرْضِ مَنْ ذَا الَّذِي يَشْفَعُ عِنْدَهُ إِلَّا بِإِذْنِهِ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَلَا يُحِيطُونَ بِشَيْءٍ مِنْ عِلْمِهِ إِلَّا بِمَا شَاءَ وَسِعَ كُرْسِيُّهُ السَّمَوَاتِ وَالأَرْضَ وَلَا يَئُودُهُ حِفْظُهُمَا وَهُوَ الْعَلِيُّ الْعَظِيمُ 255﴾

{అల్లాహ్! ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయన సజీవుడు, విశ్వవ్యవస్థకు ఆధార భూతుడు. ఆయనకు కునుకు రాదు మరియు నిదుర రాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనకు చెందినదే. ఆయన సమ్ముఖంలో -

ఆయన అనుజ్ఞ లేకుండా - సిఫారసు చేయగల వాడెవడు? వారి ముందున్నది మరియు వారి వెనుక నున్నది అన్నీ ఆయనకు బాగా తెలుసు. మరియు ఆయన కోరితే తప్ప, ఆయన జ్ఞానవిశేషాలలో ఏ విషయమునూ వారు గ్రహించజాలరు. ఆయన కుర్సీ ఆకాశాలనూ మరియు భూమినీ పరివేష్టించి ఉన్నది. వాటి సంరక్షణ ఆయనకు ఏ మాత్రం అలసట కలిగించదు మరియు ఆయన మహోన్నతుడు, సర్వోత్తముడు} [సూరతుల్ బఖరా 2: 255]

మరియు ఆయన సంపూర్ణ గుణాలు కలిగి ఉన్న ప్రభువని మాకు తెలియజేశాడు. మరియు ఆయన సృష్టి అద్భుతాలను మరియు ఆయన సామర్థ్యాన్ని వీక్షించటానికి మనకు ఆయన బుద్ధిని మరియు ఇంద్రియాలను ప్రసాదించాడు. తద్వారా ఆయన గొప్పదనం, ఆయన శక్తి మరియు ఆయన గుణగణాల పరిపూర్ణతను వెల్లడి చేశాడు. ఆయన పరిపూర్ణతను సూచించే సహజమైన స్వభావాన్ని మనలో నాటాడు. అలాంటప్పుడు అసంపూర్ణతను ఆయనకు ఆపాదించటం అసాధ్యం.

మరియు ప్రభువు ఆకాశాలపైన ఉన్నాడని ఈ విశ్వంలోని భాగం కాదని మరియు ఈ విశ్వం ఆయనలో లీనం కాదని తెలియజేశాడు. మరియు ఆయనే మన సృష్టికర్త మరియు విశ్వసృష్టికర్త మరియు దాని కార్యనిర్వహణకర్త కాబట్టి ఆయనకు మనం లోబడి ఉండటం తప్పనిసరి అని తెలియజేశాడు.

కనుక సృష్టికర్త గొప్ప గుణగణాలు కలిగినవాడు మరియు ఏ విధమైన అసంపూర్ణతను, అవసరాన్ని ఆయనకు ఆపాదించటం (అసాధ్యం) తగదు. ఎందుకంటే ప్రభువు మరచిపోడు మరియు నిదురించడు మరియు అన్నపానీయాలు సేవించడు. ఆయన భార్య లేదా సంతానం కలిగి ఉండటం అసాధ్యం. మరియు సృష్టికర్త యొక్క గొప్పతనానికి విరుద్ధమైన అన్ని గ్రంథాలు నిజమైన దైవవాణి కావు. దేనినైతే ప్రవక్తలు తీసుకువచ్చారో (అల్లాహ్ యొక్క శాంతి వారిపై కలుగుగాక)

అల్లాహ్ ఖుర్ ఆన్ గ్రంధంలో ఇలా అన్నాడు :

﴿قُلۡ هُوَ ٱللَّهُ أَحَدٌ 1 ٱللَّهُ ٱلصَّمَدُ 2 لَمۡ يَلِدۡ وَلَمۡ يُولَدۡ 3 وَلَمۡ يَكُن لَّهُۥ كُفُوًا أَحَدُۢ 4﴾

{ఇలా అను: "ఆయనే అల్లాహ్! ఏకైకుడు.

అల్లాహ్! ఎవరి అక్కరా లేని వాడు.

ఆయనకు సంతానం లేదు మరియు ఆయన కూడా ఎవరి సంతానం కాదు.

మరియు ఆయనకు ఎవ్వరూ సరిసమానులు కారు.}
[సూరతుల్ ఇఖ్లాస్: 1-4]

ఎప్పుడైతే నీవు సృష్టికర్తయిన ప్రభువును విశ్వసిస్తావో, నీ సృష్టి లక్ష్యం గురించి ఆలోచించావా? మరియు అల్లాహ్ మన నుంచి ఏమి కోరుతున్నాడు? మరియు మన ఉనికి యొక్క ఉద్దేశం ఏమిటి?

ఏమిటి అల్లాహ్ మనల్ని సృష్టించి ఆతరువాత నిర్లక్ష్యంగా వదలివేసాడా? అల్లాహ్ ఈ సమస్త సృష్టిని ఏవిధమైన లక్ష్యం మరియు ఉద్దేశ్యం లేకుండా సృష్టించాడా?

వాస్తవానికి మహోన్నతుడైన సృష్టికర్త ప్రభువు "అల్లాహ్" మనకు మన సృష్టి యొక్క ఉద్దేశ్యాన్ని తెలియజేశాడు, అది ఏకైక అల్లాహ్ యొక్క ఆరాధన. మరియు ఆయన మా నుంచి ఏమి కోరుతున్నాడో మనకు తెలియజేశాడు ఆయన మాత్రమే ఆరాధనలకు అర్హుడు. మరియు ఆయన ప్రవక్తల ద్వారా ఆయన్ని ఎలా ఆరాధించాలో వివరించాడు. మరియు ఆయన ఆదేశాలను ఆచరించి ఆయన నిషేధించిన వాటిని విడిచి ఎలా ఆయనకు దగ్గరవ్వాలో తెలియజేశాడు. ఆయన ప్రసన్నతను ఎలా పొందాలి? ఆయన శిక్ష నుండి ఎలా రక్షించుకోవాలి? మరియు మరణం తర్వాత ఎక్కడకు చేరతామో తెలియజేశాడు.

ఈ ఇహలోక జీవితం ఒక పరీక్ష మాత్రమే అని, వాస్తవ సంపూర్ణ జీవితం మరణం తర్వాత పరలోకంలో లభిస్తుందని ఆయన మనకు తెలియజేశాడు. ఎవరైతే ఆయన ఆదేశించినట్లు గా ఆరాధిస్తారో, ఆయన నిషేధించిన వాటికి దూరంగా ఉంటారో: వారికి ఇహలోకంలో మంచి జీవితం మరియు పరలోకంలో శాశ్వత అనుగ్రహం ఉందని మనకు తెలియజేశాడు. ఎవరైతే ఆయనకు అవిధేయత చూపి, తిరస్కరించారో వారికి ఇహలోకంలో కష్టాలు మరియు పరలోకంలో శాశ్వత శిక్ష ఉంది.

ఎందుకంటే ఈ ఇహలోక జీవితం ప్రతి మనిషి తాను చేసిన మంచికి మరియు చెడుకు ప్రతిఫలం పొందకుండా ముందుకు కొనసాగదు. కాబట్టి ఇక్కడ దుర్మార్గులకు శిక్ష మరియు సద్వర్తనులకు ప్రతిఫలం ఉండటం న్యాయం కదా!

మరియు మా ప్రభువు మాకు తెలియజేశాడు, ఆయన ప్రసన్నత మరియు ఆయన శిక్ష నుంచి విముక్తి ఇస్లాం ధర్మంలో ప్రవేశించడం వలన మాత్రమే లభిస్తుంది. మరియు ఇస్లాం అంటే ఆయనకు సమర్పించుకోవడం మరియు ఆయన ఆరాధనలో ఇతరులను భాగస్వామ్యం కల్పించకుండా ఉండటం, మరియు విధేయతతో ఆయనకు లొంగిపోవడం, మరియు ఆయన చట్టానికి సంతోషంతో, అంగీకారంతో కట్టుబడి ఉండడం. మరియు ప్రజల నుంచి ఇస్లాం తప్ప మరే ఇతర ధర్మాన్ని స్వీకరించను అని ఆయన మాకు తెలియజేశాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿وَمَن يَبۡتَغِ غَيۡرَ ٱلۡإِسۡلَٰمِ دِينٗا فَلَن يُقۡبَلَ مِنۡهُ وَهُوَ فِي ٱلۡأٓخِرَةِ مِنَ ٱلۡخَٰسِرِينَ85﴾

మరియు ఎవడైనా (అల్లాహ్ కు విధేయత)ఇస్లాం తప్ప ఇతర ధర్మాన్ని అవలంబించగోరితే అది ఏ మాత్రమూ స్వీకరించబడదు మరియు అతడు పరలోకంలో నష్టపడేవారిలో చేరుతాడు. [ఆలి ఇమ్రాన్ 3:85]

ఈ రోజు అత్యధికంగా ప్రజలు దేనిని ఆరాధిస్తున్నారని చూస్తే, కొందరు మనుషిని ఆరాధిస్తున్నారని, మరికొందరు విగ్రహాలను,

ఇంకా మరికొందరు నక్షత్రాలను ఆరాధిస్తున్నారని గుర్తిస్తారు. కానీ ఒక బుద్ధిగల మనిషి సంపూర్ణ గుణాలు కలిగిన సర్వలోకాల సృష్టికర్తను తప్ప ఇతరులను ఆరాధించ కూడదు. ఎందుకంటే, తన లాంటి లేదా తన కంటే అధమమైన (సృష్టిని) ఎలా ఆరాధించగలడు! ఆరాధనకు అర్హుడైన దైవం మనిషి లేదా విగ్రహం లేదా చెట్టు లేదా జంతువు కాజాలడు.

కనుక ఇస్లాం తప్ప నేడు ప్రజలు అనుసరించే మతాలన్నీ మానవుడు కల్పించిన మతాలు మరియు మానవ హస్తాలతో మార్చబడ్డ దైవధర్మాలు. అల్లాహ్ వీటిని స్వీకరించడు. కానీ ఇస్లాం సర్వలోకాల సృష్టికర్త యొక్క ధర్మం, ఇది తారుమారు కానిది మరియు మార్చబడనిది. మరియు ఈ ధర్మం యొక్క గ్రంథం దివ్యఖుర్ఆన్ ఇది ఎలా అవతరించినదో అలాగే రక్షించబడి ఉన్నది. మరియు ఇది చిట్టచివరి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ఏవిధంగా అవతరించినదో నేటికీ అదే భాషలో స్వచ్ఛంగా ముస్లిముల చేతుల్లో ఉంది.

మరియు అల్లాహ్ పంపిన ప్రవక్తందరినీ విశ్వసించడం ఇస్లాం యొక్క మూలసిద్ధాంతాలలో ఒకటి. వారంతా మానవ మాత్రులే అద్భుతాలు మరియు సూచనల ద్వారా అల్లాహ్ వారిని ధృవీకరిస్తూ, ఏ భాగస్వామ్యం లేని ఆయన ఆరాధన వైపు పిలవడానికి వారిని పంపాడు. మరియు చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయనను అల్లాహ్ ఆయన తన కంటే ముందు అవతరించిన ధర్మశాస్త్రాలను రద్దు

చేసే అంతిమ ధర్మశాస్త్రం ఖుర్ఆన్ తో పంపాడు. మరియు గొప్ప సూచనల ద్వారా బలపరిచాడు. మరియు ఆ సూచనలలో అతి గొప్పది దివ్యఖుర్ఆన్. ఇది సకలలోకాల సృష్టికర్త యొక్క వాక్కు, మానవాళికి సుపరిచితమైన గొప్ప గ్రంథం. అంశాలలో, పదాలలో, శైలిలో మరియు ఆదేశాలలో అద్భుతమైన గ్రంథం. అందులో సత్యంతో కూడిన ఋజుమార్గం ఉంది మరియు ఇది ఇహపరలోకాలలో సంతోషానికి దారితీసే మార్గదర్శకత్వం కలిగి ఉంది, మరియు ఇది అరబీ భాషలో అవతరించినది.

ఇందులో అనేక హేతుబద్ధమైన మరియు జ్ఞానపరమైన ఆధారాలు ఉన్నాయి. ఇవి ఈ ఖుర్ఆన్ ఏ విధమైన సందేహం లేని సృష్టికర్త వాక్కు అని నిరూపిస్తున్నాయి. మరియు అది మానవులు తయారు చేయలేనిది అని స్పష్టం చేస్తున్నాయి.

మరియు దైవదూతల పట్ల విశ్వాసం మరియు పరలోకం పట్ల విశ్వాసం ఇస్లాం యొక్క మూలసిద్ధాంతాల లోనివి. ఎక్కడైతే అల్లాహ్ మనుషులను వారి కర్మల లెక్కల కోసం వారి సమాధుల నుంచి ప్రళయదినాన తిరిగి లేపుతాడు. మరి ఎవరైతే ఆయనపై విశ్వాసంతో సత్కార్యాలు చేసాడో అతనికి స్వర్గంలో శాశ్వత బహుమానం ఉంటుంది. మరియు ఎవరైతే ఆయన్ను తిరస్కరించాడో మరియు దుష్కార్యాలు చేసాడో అతనికి నరకంలో పెద్ద శిక్ష ఉంటుంది. మరియు ఇస్లాం యొక్క మూలసిద్ధాంతాలలో మరొకటి నీవు అల్లాహ్ యొక్క మంచి మరియు చెడు విధివ్రాత ను విశ్వసించాలి.

మరియు ఇస్లాం ధర్మం జీవితం కొరకు సంపూర్ణ విధానాన్ని కలిగి ఉంది. ఇది సహజసిద్ధమైనది మరియు హేతుబద్ధమైనది. దీనిని సవ్యమైన ఆత్మలు తప్పక అంగీకరిస్తాయి. దీనిని మహోన్నతుడైన సృష్టికర్త తన సృష్టికోసం నియమించాడు. మరియు ఇది ప్రజలకు ఇహపరలోకాలలో మేలు మరియు సంతోషాన్ని కలిగిస్తుంది. ఇందులో జాతి లేదా రంగు ఆధారంగా వివక్షత లేదు. మరియు ఇందులో మానవులంతా సమానమే. ఇస్లాంలో ఒకరిపై మరొకరి మధ్య వ్యత్యాసం వారి సత్కార్యాల ఆధారంగా మాత్రమే ఉన్నది.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿مَنْ عَمِلَ صَٰلِحا مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ وَهُوَ مُؤْمِن فَلَنُحْيِيَنَّهُۥ حَيَوٰة طَيِّبَة وَلَنَجْزِيَنَّهُمْ أَجْرَهُم بِأَحْسَنِ مَا كَانُواْ يَعْمَلُونَ 97﴾

ఏ పురుషుడు గానీ, లేక స్త్రీ గానీ విశ్వాసులై, సత్కార్యాలు చేస్తారో, అలాంటి వారికి మేము తప్పక (ఇహలోకంలో) మంచి జీవితం మరియు వారికి (పరలోకంలో) వారు చేసిన సత్కార్యాలకు ఉత్తమ ప్రతిఫలం తప్పక ప్రసాధిస్తాము. [అన్నహ్ల్ 16:123]

మరియు దివ్యఖుర్ఆన్ ధృవీకరణలలో ఒకటేమిటంటే అల్లాహ్ ను ప్రభువు మరియు నిజఆరాధ్యదైవంగా మరియు ఇస్లాంను ధర్మంగా, ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను ప్రవక్తగా విశ్వసించాలి. మరియు ఇస్లాంలో ప్రవేశించడం

తప్పనిసరి ఆదేశం ఇందులో మానవులకు వేరే అనుమతి లేదు. మరియు ప్రళయదినాన లెక్కతీసుకోవడం ప్రతిఫలం ఇవ్వడం జరుగుతుంది. ఇక ఎవరైతే సత్యవంతునిగా విశ్వాసిగా ఉంటాడో అతనికి సాఫల్యం మరియు గొప్ప విజయం లభిస్తుంది. మరియు ఎవరైతే తిరస్కారిగా ఉన్నాడో అతనికి స్పష్టమైన నష్టం కలుగుతుంది.

అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

﴿... وَمَن يُطِعِ ٱللَّهَ وَرَسُولَهُۥ يُدۡخِلۡهُ جَنَّٰتٖ تَجۡرِي مِن تَحۡتِهَا ٱلۡأَنۡهَٰرُ خَٰلِدِينَ فِيهَاۚ وَذَٰلِكَ ٱلۡفَوۡزُ ٱلۡعَظِيمُ 13 وَمَن يَعۡصِ ٱللَّهَ وَرَسُولَهُۥ وَيَتَعَدَّ حُدُودَهُۥ يُدۡخِلۡهُ نَارًا خَٰلِدٗا فِيهَا وَلَهُۥ عَذَابٞ مُّهِينٞ 14﴾

{ఇవి అల్లాహ్ (విధించిన) హద్దులు. ఎవరైతే అల్లాహ్ కు మరియు ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారో, వారిని ఆయన క్రింద సెలయేళ్ళు ప్రవహించే స్వర్గవనాలలో ప్రవేశింపజేస్తాడు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు. మరియు ఇదే గొప్ప సాఫల్యం (విజయం). మరియు ఎవడైతే, అల్లాహ్ కు మరియు ఆయన ప్రవక్తకు అవిధేయుడై, ఆయన హద్దులను అతిక్రమిస్తాడో! అలాంటి వాడు నరకాగ్నిలోకి ప్రవేశింపబడతాడు అందులో అతడు శాశ్వతంగా ఉంటాడు. మరియు అతడికి అవమానకరమైన శిక్ష ఉంటుంది.} [అన్నిసా 4:13 -14]

మరియు ఎవరైతే ఇస్లాంలో ప్రవేశించాలని కోరుతున్నారో వారు: (అష్ హదు అన్ లాఇలాహ ఇల్లల్లాహు వ అష్ హదు అన్న ముహమ్మదన్ రసూలుల్లాహ్) నేను సాక్ష్యమిస్తున్నాను అల్లాహ్ తప్ప నిజఆరాధ్యుడు ఎవ్వరూ లేరని మరియు నేను సాక్ష్యమిస్తున్నాను ముహమ్మద్ అల్లాహ్ యొక్క ప్రవక్త అని. దీని అర్థాన్ని మరియు దీనిపై విశ్వాసాన్ని కలిగి పఠించాలి. ఈ విధంగా అతను ముస్లింగా మారిపోతాడు. ఆ తర్వాత అల్లాహ్ తనపై విధించిన వాటిని నెరవేర్చడానికి అతను ఇస్లాం యొక్క మిగిలిన ముఖ్యాంశాలను క్రమంగా నేర్చుకోవాలి.

మరిన్ని వివరాలకు సంప్రదించండి: byenah.com

https://byenah.com/te

***

విషయసూచిక

నిన్ను ఎవరు సృష్టించారు? 3

ఏమిటి అల్లాహ్ మనల్ని సృష్టించి ఆతరువాత నిర్లక్ష్యంగా వదలివేసాడా? అల్లాహ్ ఈ సమస్త సృష్టిని ఏవిధమైన లక్ష్యం మరియు ఉద్దేశ్యం లేకుండా సృష్టించాడా? 7

ఎందుకంటే ఈ ఇహలోక జీవితం ప్రతి మనిషి తాను చేసిన మంచికి మరియు చెడుకు ప్రతిఫలం పొందకుండా ముందుకు కొనసాగదు. కాబట్టి ఇక్కడ దుర్మార్గులకు శిక్ష మరియు సద్వర్తనులకు ప్రతిఫలం ఉండటం న్యాయం కదా! 8

***

te368v1.0 - 24/04/2026


جمعية خدمة المحتوى
الإسلامي باللغات


9 786035 173018


بيان الإسلام
Islam Made Clear

